TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 91 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.26.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## ట్రావెల్స్ బస్సులపై ఆర్టీఏ అధికారుల కొరడా




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ:రవాణాశాఖ నిబంధనలు పాటించని ప్రయివేటు ట్రావెల్స్ బస్సులపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. తనిఖీల్లో ట్రావెల్ బస్సుల్లోని లోపాలు బట్టబయలు అవుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘించినట్టు వెలుగులోకి వస్తున్నాయి.కర్నూలు బస్సు ప్రమాద ఘటనతో ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారంహైదరాబాద్,రంగారెడ్డి,మేడ్చల్ జిల్లాల్లో రవాణాశాఖ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. విజయవాడ, బెంగుళూరు జాతీయ రహదారిపై ఆర్టీఏ బృందాలు బస్సుల తనిఖీ చేపట్టాయి. మూడు జిల్లాల పరిధిలో 8 బృందాలతో తనిఖీ చేస్తున్నారు. పర్మిట్ లేకుండా వెళ్తున్న బస్సులపై, నిబంధనలు పాటించని పలు బస్సులపై కేసులు నమోదు చేశారు. అనుమతి లేకుండా నడుస్తున్న కొన్ని ప్రయివేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేశారు. రాజేంద్రనగర్, ఎల్‌బీ నగర్ చింతలకుంటలో ఆంధ్రప్రదేశ్ నుంచి వస్తున్న బస్సులను తనిఖీ చేశారు. కర్నూలు నుంచి వచ్చే బస్సుల్లో ఫైర్ సేఫ్టీ, మెడికల్ కిట్లను పరిశీలించారు. బీమా, ఫిట్‌నెస్, పర్మిట్ పత్రాలు, బస్సు లోపల భద్రతను తనిఖీలు చేశారు. రాజేంద్రనగర్, చింతలకుంట వద్ద నిబంధనలు పాటించని ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదుచేశారు. ఒక్కరోజే ప్రయివేటు బస్సులపై 68 కేసులు నమోదు అయ్యాయి. హైదరాబాద్ ఈస్ట్ జోన్ పరిధిలో 6, వెస్ట్ జోన్ పరిధిలో 9, సౌత్ జోన్ పరిధిలో 9, నార్త్ జోన్ పరిధిలో 23, రంగారెడ్డి జిల్లాలో 14, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 7 బస్సులపై కేసులు నమోదు చేశామని రవాణాశాఖ అధికారులు తెలిపారు. తనిఖీల వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని రవాణాశాఖ హైదరాబాద్ జాయింట్ కమిషనర్ రమేశ్ తెలిపారు. బస్సుల ఫిట్‌నెస్‌ను తనిఖీ చేస్తున్నామనీ, లేని వాటిపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. శనివారం జరిపిన తనిఖీల్లో ప్రయివేటు బస్సుల నుంచి రూ.1లక్ష 17వేల జరిమానా విధించి వసూలు చేశామన్నారు. మంటలు ఆర్పే యంత్రాలు, ప్రాథమిక చికిత్స బాక్సులు లేని బస్సులపై కూడా కేసులు నమోదు చేశారు.అలాగే బస్సుల్లో అక్రమంగా సెల్‌ఫోన్లు, మోటార్ సైకిళ్లు కూడా తరలిస్తున్నట్టు ఈ తనిఖీల్లో వెల్లడైంది.ఇలాంటి చర్యలు చట్ట నిబంధనలకు విరుద్ధమని అధికారులు తెలిపారు. బస్సుల్లోకన్వర్జేషన్,ఆల్ట్రేషన్,సీట్లసంఖ్యపెంపు,స్లీపర్లుగామార్చేందుకువీల్లేదనిఅధికారులుతెలిపారు. అయితేఆర్టీఏ అధికారులతనిఖీల్లోఅనేక బస్సులుతీవ్రమైన ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్టు వెల్లడైంది. ఆ మేరకు అధికారులు కేసులు నమోదు చేస్తున్నారు.

## ఆధార్ లింక్ చేయండి.. లేదంటే వేతనాలు నిలిపేస్తాం




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయానికి అనుగుణంగా ఉద్యోగులు, సిబ్బంది కచ్చితంగా ఆర్థికశాఖ నిర్వహణ పోర్టల్ (ఐఎఫ్‌ఎంఐఎస్)కు ఆధార్ లింక్ చేయాల్సిందేనని ప్రభుత్వం ఆదేశించింది. శనివారం అర్ధరాత్రి వరకు ఇందుకు గడువు విధించింది. ఆలోగా ఆధార్ లింక్ చేయాలనీ, లేదంటే వేతనాలు నిలిచిపోతాయంటూ హెచ్చరించింది. రాష్ట్రంలోని అన్ని శాఖల్లో కలిపి శాశ్వత, తాత్కాలిక ఉద్యోగులు మొత్తం 10.14 లక్షల మంది ఉన్నారు. వీరందరి పేర్లు, హౌదా, ఆధార్, ఫోన్ నంబర్లు తదితర వివరాలన్నింటినీ ప్రతీ నెల 10 వరకు ఆర్థికశాఖ నిర్వహణ పోర్టల్ (ఐఎఫ్‌ఎంఐఎస్)లో నమోదు చేయాలంటూ సెప్టెంబరులో ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఈనెల 16 వరకు సగం మంది ఉద్యోగులు కూడా తమ తమ వివరాలను నమోదు చేసుకోలేదు. ఈ క్రమంలో వివరాలివ్వాలంటూ ఆర్థికశాఖ మరోసారి ఆదేశాలు జారీ చేసింది. ఉద్యోగుల సమగ్ర వివరాలన్నీ లేకపో వడంతో కొన్నిచోట్ల అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వానికి ఫిర్యాదులం దుతున్నాయి. కొన్ని కార్యాలయాల్లో తాత్కాలిక ఉద్యోగులు మానేసినా, అనధికారికంగా సుదీర్ఘ సెలవులో వెళ్లినా వారి పేర్లతో వేతనాలు డ్రా చేస్తున్నారనే విమర్శలొస్తున్నాయి. ఈ నేపథ్యంలో పేరు, ఆధార్, సెల్ నంబర్లతో పోల్చి చూస్తే ఎంత మంది ఉద్యోగులు ఉన్నారనే స్పష్టమైన వివరాలు అందుతాయని భావించి, వివరాలు పంపాలని కోరగా పలు కార్యాలయాలు స్పందించ లేదనీ, అందుకే తాజాగా మరోసారి ఆదేశాలు జారీ చేశామని ఆర్థికశాఖ అధికారులు తెలిపారు.

## ఉమర్ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్: సీపీ సజ్జనార్



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: హైదరాబాద్ పోలీసులకు ఉమర్ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అని చెప్పారు.చాదర్‌ఘాట్ కాల్పుల ఘటనపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పందించారు. విక్టోరియా గ్రౌండ్‌లో కాల్పులు జరిగిన ప్రాంతాన్ని శనివారం సాయంత్రం సజ్జనార్ పరిశీలించారు. అనంతరం ఘటనకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు.


కాలాపత్తర్ రౌడీషీటర్ ఉమర్ సెల్‌ఫోన్ చోరీకి యత్నించాడని సజ్జనార్ తెలిపారు. పట్టుకునే సమయంలో పోలీసులపై దాడికి యత్నించాడని పేర్కొన్నారు. పరిస్థితి చేయి జారకుండా ఉండాలని డీసీపీ చైతన్య కాల్పులు జరిపారని తెలిపారు. ఈ ఘటనలో ఒక దొంగ పరారయ్యాడని.. మరో దొంగ ఉమర్ పట్టుబడ్డాడని చెప్పారు. ఉమర్‌పై గతంలో 25 కేసులు ఉన్నాయని తెలిపారు. అతనిపై రౌడీషీట్ కూడా ఉందని పేర్కొన్నారు.

కాగా, ఇవాళ హైదరాబాద్ సీపీ కార్యాలయంలో పోలీసు ఉన్నతాధికారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ హాజరయ్యారు. సమావేశం ముగిసిన అనంతరం చైతన్య తిరిగి తన కార్యాలయానికి వస్తున్నారు. చాదర్‌ఘాట్ విక్టోరియా ప్లే గ్రౌండ్ వద్దకు రాగానే ఓ ఇద్దరు దొంగలు సెల్‌ఫోన్లను చోరీ చేసి పారిపోతున్నారు. ఆ సెల్‌ఫోన్ స్నాచర్స్‌ను గమనించిన డీసీపీ చైతన్య తన గన్‌మెన్‌ను అప్రమత్తం చేశారు. డీసీపీ, గన్‌మెన్ కలిసి ఆ ఇద్దరు దొంగలను పట్టుకునేందుకు యత్నించారు.

ఈ క్రమంలో దొంగలు.. డీసీపీపై కత్తితో దాడి చేసి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. దొంగలను గన్‌మెన్ అడ్డుకునేందుకు యత్నించాడు. కానీ తోపులాటలో గన్‌మెన్ కింద పడిపోయాడు.

దీంతో అప్రమత్తమైన డీసీపీ చైతన్య.. గన్‌మెన్ వద్ద ఉన్న వెపన్‌ను తీసుకుని దొంగలపై మూడు రౌండ్ల కాల్పులు జరిపాడు. ఇద్దరిలో ఒక దొంగకు తీవ్ర గాయాలయ్యాయి. దొంగకు ఛాతి, వెన్ను భాగంలో గాయాలు కావడంతో బంజారాహిల్స్ కేర్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది.

## లిక్కర్ షాపుల అప్లికేషన్ల గడువు పెంపుపై తీర్పు వాయిదా




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: లిక్కర్ షాపుల అప్లికేషన్ల గడువును ఈ నెల 18 నుంచి 23వ తేదీకి మార్పు చేయడాన్ని సవాలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో శనివారం వాదనలు, ప్రతివాదనలు పూర్తయ్యాయి. తీర్పును తరువాత ప్రకటిస్తామని జస్టిస్ తుకారంజీ చెప్పారు. సోమవారంలోగా ఇరుపక్షాలు లిఖిత పూర్వక వాదనలు సమర్పించాలని ఆదేశించారు. తాము తీర్పు చెప్పేలోగా ప్రభుత్వం లిక్కర్ షాపులను కేటాయిస్తే ఆ కేటాయింపులు హైకోర్టు తీర్పునకు లోబడి ఉంటాయన్నారు. ఇదే సమయంలో గడువు పెంపు, షాపుల కేటాయింపు ప్రక్రియ కొనసాగింపును నిలిపివేస్తూ మధ్యంతర స్టే ఆదేశాలను జారీ చేసేందుకు నిరాకరించారు. లిక్కర్ దుకాణాల అప్లికేషన్లను డ్రా తీయవచ్చనీ, లైసెన్స్‌ల కేటాయింపు మాత్రం తీర్పు మేరకే ఉంటుందని అన్నారు. లిక్కర్ షాపుల కోసం అప్లికేషన్ల సమర్పణ గడువు పొడగింపును హైదరాబాద్ సోమాజిగూడకు చెందిన డీ.వెంకటేశ్వరరావు ఇతరులు హైకోర్టులో సవాలు చేశారు. గడువు పెంచుతూ ఎక్సైజ్ శాఖ జారీ చేసిన మెమోను కొట్టివేయాలని సీనియర్ అడ్వకేట్ దేశారు అవినాష్ వాదించారు. రూల్స్ ప్రకారం గడువు పెంపు చెల్లదన్నారు. ఇదే తరహా తీర్పు ఏపీ హైకోర్టు ఇచ్చిందన్నారు. ఏపీలో బార్ కోసం నిర్ణయించిన తేదీని పొడిగించడాన్ని రద్దు చేసిందన్నారు. ప్రొసీడింగ్స్ అమలును నిలిపివేస్తూ స్టే ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో 2025–27కు సంబంధించి 2,620 మద్యం దుకాణాల నిర్వహణ కోసం ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్‌ను గత ఆగస్టు 20న జారీ చేసిందన్నారు. తొలుత ఈ నెల18 వరకు నిర్ణయించిన దరఖాస్తుల గడువును 23 వరకు పెంచడం చెల్లదన్నారు. ఈ నెల 23న జరగాల్సిన షాపుల ఎంపిక డ్రాను 27వ తేదీకి వాయిదా వేసిందని వివరించారు. గడువు పొడిగింపుతో పోటీ పెరగడంతో మద్యం దుకాణాలు పొందే అవకాశాలు తగ్గాయన్నారు. మొదట మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దాదాపు 90 వేలకుపైగా దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. గతంలో దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలుగా ఉండేదనీ, ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షలకు పెంచిందన్నారు. దరఖాస్తుల గడువు పెంపు నిర్ణయం రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ చట్టంలోని నిబంధన 12(5)లకు విరుద్ధమన్నారు. ఆదాయం పెంపు కోసం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా దరఖాస్తు చేసే గడువు పెంపు చేయరాదన్నారు. గడువు పెంపు చట్టవిరుద్ధమని ప్రకటించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ వాదిస్తూ స్టే ఇవ్వొద్దని కోరారు. లిక్కర్ షాపుల కోసం ఆహ్వానించిన దరఖాస్తుల గడువును పెంచే అధికారం ఎక్సైజ్ శాఖకు ఉందన్నారు. నోటిఫికేషన్ రూల్స్ ప్రకారం ప్రభుత్వ నిర్ణయం చట్టబద్ధమేనని చెప్పారు. ఈ నెల 18న బంద్ జరగడం, టెక్నికల్ సమస్యలు రావడం వల్ల అదే తేదీతో ముగియాల్సిన గడువును 23 వరకు పొడిగించాల్సి వచ్చిందన్నారు. సర్కార్ విధాన నిర్ణయంలో జోక్యం వద్దనీ, స్టే ఇవ్వొద్దని కోరారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో మద్యం దుకాణాల కోసం గెజిట్ నోటిఫికేషన్ జారీ అయ్యిందనీ, గడువు పెంపును మాత్రమే సవాలు చేశారని, గెజిట్‌ను కాదని, కాబట్టి స్టే ఉత్తర్వులు జారీ చేయాల్సిన అవసరం లేదన్నారు. ఈ నెల 18 వరకు మద్యం దుకాణాల కోసం మొత్తం 89,343 దరఖాస్తులు వచ్చాయనీ, గడువు పెంపు తర్వాత వచ్చినవి కేవలం 5,793 మాత్రమేనని వివరించారు. గడువు పెంచే అధికారం ప్రభుత్వానికి ఉంటుందన్నారు. ఒకవేళ ఏమైనా మధ్యంతర ఉత్తర్వులను జారీ చేస్తే గడువు పెంచాక స్వీకరించిన 5,793 దరఖాస్తుదారులకే పరిమితం చేయాలన్నారు. ఇరు పక్షాల వాదనల తర్వాత గడువు పెంపుపై స్టే ఇవ్వడానికి న్యాయమూర్తి నిరాకరించారు. లిక్కర్ షాపుల కేటాయింపు ప్రక్రియను నిలిపివేసేందుకు కూడా నిరాకరిస్తూ తీర్పును వాయిదా వేశారు.

## కేసీఆర్ నీడలోంచి గెంటేశారు

నిజామాబాద్ :అమృత్ తెలంగాణ: 'నేను 27 ఏండ్ల వయసులో ఉన్నప్పుడు ఉద్యమంలోకి వచ్చా. 20 ఏండ్లుగా తెలంగాణ కోసం, కేసీఆర్ కోసం, టీఆర్ఎస్, ఆ తర్వాత బీఆర్ఎస్ కోసం పనిచేశా. బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఏమీ చేయలే. కానీ నన్ను కుట్ర చేసి పంపించారు. నిజామాబాద్‌లో నా ఓటమి కుట్రనా? కాదా? ఆలోచించాలి. ఇక్కడ ఏం కుట్ర జరిగిందో చిన్న పిల్లలను అడిగినా చెబుతారు. ఎన్ని అవమానాలు జరిగినా సరే నాన్నపైనా, బీఆర్ఎస్‌పైనా ప్రేమతో భరించా. కానీ ఇంటి గుట్టు బయటపెట్టి నన్ను ఇబ్బంది పెట్టారు. ఇన్నాళ్లు కేసీఆర్ నీడలో ఉన్నా. ఇప్పుడు ఆ నీడలోంచి నన్ను బయట పడేశారు. అందుకే నా దారి నేను వెతుక్కున్నా. మీరు ఆశీర్వదిస్తారని మీ కోసం వచ్చాను.. మీరు అండగా ఉంటారని నమ్ముతున్నాను" అని తెలంగాణ జాగృతి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. నాలుగు నెలలపాటు రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో చేపట్టనున్న 'జాగృతి జనం బాట' కార్యక్రమాన్ని నిజామాబాద్ జిల్లా కేంద్రం నుంచి శనివారం ప్రారంభించారు. అంతకుముందు హైదరాబాద్‌లోని అమరవీరుల స్థూపానికి ఆమె నివాళి అర్పించారు. ఆ తర్వాత జిల్లాకు వచ్చిన కవితకు జాగృతి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జాగృతి కార్యాలయం వద్ద మాట్లాడారు. '5 నెలలుగా జరుగుతున్న రాజకీయ పరిణామాల కారణంగా నిజామాబాద్ రాలేకపోయాను. నేను నిజామాబాద్ కోడలిని. ఇది నా గడ్డ. ఎప్పటికైనా ఈ గడ్డలోనే కలిసిపోతా.." అని అన్నారు.'10 ఏండ్లలో మనం కొంత సాధించుకున్నాం. కానీ అమర వీరుల కుటుంబాలకు గౌరవం, న్యాయం దక్కలేదు. ఆనాటి ఉద్యమకారులకు, ఈనాటి ఉద్యమకారులకు కూడా అన్యాయం జరిగింది. ప్రతి అమరవీరుల కుటుంబానికి కోటి రూపాయలు వచ్చే వరకు ఉద్యమం చేస్తాం. ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కావాలని నేను



కోరుతున్నా' అని కవిత అన్నారు. రాష్ట్రంలో పేద వారికి ఇండ్లు, వైద్యం, విద్య అందాల్సిన అవసరం ఉందని, నిజామాబాద్ గవర్నమెంట్ ఆస్పత్రి పరిస్థితి దయనీయంగా మారిందని కవిత అన్నారు. కాంగ్రెస్‌కు పాలన చాతకావట్లేదని, ఈ జిల్లాకే చెందిన పీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ గౌడ్ దీనిపై ఒక్క మాట మాట్లాడటం లేదని విమర్శించారు.ఈ సందర్భంగా నవీపేట్ మండలం యంచలో పొలాలు ముంపునకు గురైన రైతులతో కవిత సమావేశం అయ్యారు.

# ఎస్.ఐ.ఆర్ జాబితా పకడ్బందీగా సిద్ధం చేయాలి : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (SIR) ప్రక్రియను అత్యంత ఖచ్చితంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ, ఓటరు జాబితా తయారీ ఎన్నికల వ్యవస్థకు కీలకమైన అంశమని, అందులో ఎలాంటి పొరపాట్లకు తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి బూత్ స్థాయిలో బాధ్యతాయుతంగా పని చేయాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో తప్పకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు బూత్ స్థాయి అధికారులకు ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాలను పకడ్బందీగా తయారు చేసేందుకు చర్యలు చేపట్టామని, క్యాటగిరీ వారీగా మ్యాపింగ్ కూడా పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.



అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి :ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లు అక్టోబర్ 27, 2025 నుండి ప్రారంభం కానున్నాయని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం రైతులకు ఎంఎస్పీ (MSP) ధర లభించేలా CCI కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన విధంగా పత్తి కొనుగోళ్లు "కపాస్ కిసాన్ యాప్" ద్వారా మాత్రమే జరగాలని ఆదేశాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో సాంకేతిక అంశాలను ముందుగానే పరీక్షించేందుకు మార్కెట్ యార్డులో ట్రయల్ రన్ నిర్వహించబడిందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ AEOల ఆధ్వర్యంలో 10 మంది రైతులను ఎంపిక చేసి, వారి పత్తిని గ్రామాల్లో ఆరబెట్టి తేమ శాతం 8% నుండి 12% మధ్యగా నిర్ధారించారని, అక్టోబర్ 24న జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదిలాబాద్ -A, ఆదిలాబాద్ -B కొనుగోలు కేంద్రాలను ప్రాథమికంగా ప్రారంభించినట్లు తెలిపారు. అక్టోబర్ 27వ తేదీ నుండి ప్రతి రోజు ఉదయం 9.00 గంటలకు రైతులు, జిన్నింగ్ మిల్ యజమానులు, CCI ప్రతినిధుల సమక్షంలో వేలంపాట ద్వారా ప్రైవేట్ ధర నిర్ణయించబడుతుందని పేర్కొన్నారు. అక్టోబర్ 27 నాటికి ఆదిలాబాద్ లో A,B కేంద్రాలలో మొత్తం 252 మంది రైతులు స్లాట్లు బుక్ చేసుకున్నారని, మొత్తం సుమారు 8,128 క్వింటాళ్ల పత్తి కొనుగోలు జరగనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎవరైనా వాస్తవాలను తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయకూడదని, అసత్య ప్రచారాలకు తావు ఇవ్వవద్దని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి, మద్దతు ధర విషయంలో ఎటువంటి అన్యాయం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు అలాగే నిన్న జరిగిన ప్రాథమిక కొనుగోలు కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రైతు ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. రైతులు అవాస్తవాలను నమ్మవద్దని, ఎలాంటి ఆందోళన చెందకుండా నాణ్యమైన పత్తిని మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# కౌమార బాలికల సాధికారతకు అందరూ తోడ్పాటు అందించాలి. జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



హాజరైన అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి కౌమార బాలికల సాధికారత, అభివృద్ధి కోసం సమాజంలోని ప్రతి వర్గం చురుకైన పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో "స్నేహ" (SNEHA - Safety, Nutrition, Empowerment and Health for Adolescents) కార్యక్రమం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "స్నేహ" కార్యక్రమం ప్రధాన లక్ష్యం 15-18 సంవత్సరాల వయస్సు గల యువతులను శక్తివంతం చేయడమేనని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా యువతుల్లో సంపూర్ణ ఆరోగ్య అవగాహన, సరైన పోషకాహారం, సురక్షిత వాతావరణం, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన దిశగా దారితీస్తుందని వివరించారు. అధికారులు గ్రామాల వారీగా 15-ం18 సంవత్సరాల యువతులను గుర్తించి స్వయంసహాయక బృందాలుగా ఏర్పాటు చేయాలని సూచించారు. యువతుల ఆర్థిక స్వావలంబన కోసం వీటిని బలోపేతం చేయాలన్నారు. సురక్షితత, భద్రత, పోషకాహారం, ఆర్థిక అవగాహన, మహిళా సాధికారత అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్నేహ గ్రూపులను గ్రామ, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమం, విద్య, వైద్యం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలన్నారు. అలాగే, జిల్లా, మండల స్థాయిలో నిర్వహించే ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో యువతుల భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు, ఓపెన్ స్కూల్, ఉల్లాస్, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ గైడెన్స్ వంటి అంశాలపై వారికి మార్గదర్శకత్వం అందించాలన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులతో కలిసి స్నేహ బుక్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థా.స) రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, సిడిపిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, గ్రైండింగ్ యూనిట్ల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి: శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్, స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, ఇందిరమ్మ ఇళ్లు తదితర అంశాల పురోగతిని చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ, NPAలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక సహాయం, స్త్రీనిధి ప్రగతి, కౌమార సభ్యుల గుర్తింపు వంటి అంశాలపై వేగంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తి బజార్ యూనిట్లు, గ్రైండింగ్ యూనిట్ల స్థాపనకు ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా బ్యాంకు లింకేజీ, NPA లు, స్త్రీనిధి రుణాల వసూలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఆర్థిక సహాయం వంటి అంశాలపై సమీక్షించిన కలెక్టర్, లబ్ధిదారులకు సహాయం అందించడంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. స్త్రీనిధి రుణాలను వంద శాతం రీపేమెంట్ చేయాలన్నారు. రుణాలను దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, డిఆర్డీఓ రవీందర్ రాథోడ్, ఎల్డిఎం ఉత్పల్ కుమార్, ఏపీఎం, డిపిఎం లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి వికలాంగులకు యూడిఐడి కార్డులు అందించేలా చర్యలు తీసుకోవాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ అధికారులను ఆదేశించారు.






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : శనివారం ఆమె అన్ని జిల్లాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లతో యూడిఐడి కార్డుల మంజూరుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ఫ్ సీఈవో మాట్లాడుతూ, వికలాంగుల ధృవీకరణ కోసం చేపట్టే శిబిరాలను పకడ్బందీగా నిర్వహించాల్సిందిగా సూచించారు. శిబిరాలు నిర్వహించే ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు, వికలాంగులకు తగిన సౌకర్యాల ఏర్పాటుకు జిల్లా వారీగా రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులను సమర్థంగా వినియోగించి వికలాంగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అర్హులైన ప్రతి వికలాంగునికి ధ్రువీకరణ పత్రం అందేలా చర్యలు తీసుకోవాలని, దీని ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వారికి సులభంగా అందుతాయని వివరించారు. జిల్లాల వారీగా జరుగుతున్న శిబిరాల వివరాలు, హాజరైన వికలాంగుల సంఖ్య తదితర అంశాలపై అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు శిబిరాలను స్వయంగా పర్యవేక్షించాలని, స్లాట్ బుక్ చేసుకున్న ప్రతి వికలాంగునికి శిబిర వివరాలు ముందస్తుగా తెలియజేయాలని ఆదేశించారు. ఇందుకోసం స్వయం సహాయక సంఘాల సహకారం తీసుకోవాలని సూచించారు ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో వికలాంగుల ధ్రువీకరణ శిబిరాలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెలకు సుమారు 12 శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు 960 యూడిఐడి కార్డులు అర్హులకు అందజేసినట్లు తెలిపారు. దశలవారీగా అర్హులైన ప్రతి వికలాంగునికి కార్డులు అందించే చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. వికలాంగులందరూ శిబిరాలకు హాజరయ్యేలా గ్రామీణాభివృద్ధి, సంక్షేమ, వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రామీణాభివృద్ధి సంస్థ, సంక్షేమ శాఖ, వైద్య శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పలువురు ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆయా మండలాలవారిగా ఆయా దశల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని చెప్పారు. అనుమతులు లభించిన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి ఇసుక, ఇతర ముడి పదార్థాల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దశలవారీగా నిర్మాణ పనులు సంబంధిత అప్లికేషన్ లో పొందుపరుస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాను పకడ్బందిగా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలు.-







అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ఎస్ఐఆర్ (స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్) ఓటర్ల జాబితాను ఖచ్చితత్వంతో, పకడ్బందిగా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులు ఆదేశించారు. శనివారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2002లో రూపొందించిన ఎస్ఐఆర్ జాబితాను 2025 ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఎస్ఐఆర్ -2002 మరియు ఎస్ఎస్ఆర్ -2025 లింకేజీ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల సహకారంతో క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ చేపట్టాలని అన్నారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ఐఆర్ డేటాను 2025 ఎస్ఎస్ఆర్ డేటాతో సరిపోల్చి, రెండింటిలోనూ ఉన్న పేర్లను మినహాయించి, 2002 తర్వాత కొత్తగా నమోదైన ఓటర్ల వివరాలను భౌతికంగా మరోసారి ధృవీకరించాలని ఆయన సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారులు, ఏఈఆర్ఓలు, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్ఓ సూపర్వైజర్లతో నిరంతర సమీక్షా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్ణయించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పద్ధతిగా అమలు చేయాలని సూచించారు. కేటగిరీ 'ఏ'లోని వివరాలను నిర్ధారించి, 'సి', 'డి' కేటగిరీ వివరాలతో అనుసంధానం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సర్ఫరాజ్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు టీకాల కార్యక్రమంలో పాల్గొన్న బోరుంచు శ్రీకాంత్ రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మావల మండలంలోని మావల గ్రామంలో పశువులకు ముఖ్యంగా ఆవులకు గేదెలకు ఎడ్లకు ఏడవ విడత గాలికుంటు వ్యాధి నివారణలో భాగంగా గాలికుంటు టీకాలు వేయడం జరిగినది. ఇట్టి శిబిరానికి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశువులకు టీకాలు వేసిన అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ తరపున ఇచ్చే ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఈ వ్యాధి వచ్చిన యెడల పశువులకు కాలీ డెక్కలకు పుండ్లు ఏర్పడడం నోటిలో పుండ్లు రావడం వలన తినక నిరసించిపోతాయని, పాడిపశువులు పాలు ఇవ్వకపోవడం, సూడి పశువులు అబార్షన్ కావడం వలన రైతులు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. కావున ప్రభుత్వం ఇచ్చే ఈ టీకాలను తప్పకుండా అన్ని పశువులకు ఇప్పించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 14 వరకు కొనసాగుతుంది కాబట్టి ఇట్టి అవకాశాలను రైతులు పశు సంవర్ధక శాఖ సిబ్బందిని సహకరించి పశువులకు టీకాలు వేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు దినేశ్, ప్రశాంత్ , సాగర్, సిబ్బంది సాయి ప్రసాద్ సాయి ప్రసాద్, పోచన్న, గోపాల మిత్రుడు రమేష్, మండల ఇంచార్జి పశు వైద్య అధికారి డాక్టర్ దూద్ రామ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# 92 మంది నేరస్తులకు జైలు శిక్ష,జరిమానాలు



జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 25 జిల్లా పోలీసు శాఖ నేర నియంత్రణలో, న్యాయస్థానాల్లో న్యాయ నిరూపణలో విశేష ఫలితాలు సాధిస్తోందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం జనవరి నుండి అక్టోబర్ వరకు83 కేసుల్లో తీర్పులు వెలువడగా, 92 మంది నేరస్తులకు జైలు శిక్షలు, జరిమానాలు విధించబడ్డాయని ఎస్పీ వివరించారు. పోలీసుల సమగ్ర వ్యవహార శైలి ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు.

# కలెక్టరేట్ గేట్ ముందు వంట వార్పు చేస్తూ నిరసన.



నిరసన చేస్తున్న కుటుంబం

జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 25 జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవ్ పేట గ్రామానికి చెందిన నూకల దీవెన కుటుంబం, తమ ఇంటికి వెళ్లే ప్రభుత్వ దారిని కొందరు కబ్జా చేసి అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ, శనివారం కలెక్టరేట్ గేటు ఎదుట వంట సామాగ్రితో నిరసన వ్యక్తం చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల స్థలంలో పొరుగువారు అక్రమంగా మూడు ఇళ్లు కట్టి, దారిని ఆక్రమించారని, ట్రాక్టర్లు, బండ్లు అడ్డుపెట్టి తమను ఇంటికి వెళ్లనీయకుండా చేస్తున్నారని బాధితులు తెలిపారు. ప్రజావాణిలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాకపోవడంతో, గత్యంతరం లేక ఈ నిరసనకు దిగినట్లు వారు వాపోయారు. నిరసన సమయంలోనే కలెక్టర్ కార్యాలయానికి రావడంతో, బాధితులు కలెక్టర్‌ను కలిసి తమ సమస్యను చెప్పుకున్నారు

# ట్రాన్స్ఫార్మర్ పేలి విద్యార్థికి గాయాలు.



జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 25 జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ లోని ఎస్సీ బాలుర వసతి గృహంలో గురువారం ట్రాన్స్ఫార్మర్ పేలి మల్యాల మండలం మద్దుట్ల గ్రామానికి చెందిన బొల్లె హిమేష్ చంద్ర అనే బాలుడు గాయపడ్డాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రమాద వివరాలు తెలుసుకుని, బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని, అన్ని ఖర్చులను ప్రభుత్వమే భరించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ధూమాల గంగారం, సురుగు శ్రీనివాస్, బెజ్జంకి సతీష్, శెట్టిపల్లి లక్ష్మణ్, సంగేపు ముత్తు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా గణపతి రెడ్డి

వలిగొండ రూరల్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఐదవ రాష్ట్ర మహాసభలు మహబూబాద్ జిల్లాలో గార్ల మండలంలో నిర్వహించడం జరిగింది. ఈ మహాసభల్లో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా పైళ్ళ గణపతి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గణపతి రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కారోబారుగా పులిగిల్ల గ్రామంలో వలిగొండ మండలంలోని యాదాద్రి భువనగిరి జిల్లా లో పనిచేస్తున్న నాకు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా గుర్తించినందున గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల కోసం భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాల నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి, వేతనాల బడ్జెట్ కేటాయించాలి, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించేందుకు పోరాటాల నిర్వహిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డుల కోసం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉండి పనిచేస్తానన్నారు.

# మెట్ పల్లి లో కళాకారుల దినోత్సవం



మెట్ పల్లి అమృత్ తెలంగాణ అక్టోబర్ 25 కళాకారుల దినోత్సవం సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో వెల్లుల్ల గ్రామానికి చెందిన కళాకారుడు ప్రస్తుత ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజాగౌడ్ ను శాలువాతో సన్మానించిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్, మాట్లాడుతూ దుబాయ్ లో మా గల్ఫ్ సంస్థ కార్మిక గీత ఆలాపనలో ఆన్లైన్ పాటల పోటీలో థర్డ్ సింగర్ అవార్డ్ బత్తిని రాజాగౌడ్ కు రావడం జిల్లాకే గర్వకారణం అని అన్నారు.అలాగే గల్ఫ్ కార్మికుల సమస్యల పై గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం ల దృష్టికి తీసుకొనిపోవడం,కార్మికులకు వివిధ రకాల సేవలు రాజా గౌడ్ చేయడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో యస్ మల్లేష్, పి గంగాధరు, వి,సందీప్,రాజేష్, కె,కిరణ్ పాల్గొన్నారు.

# మండల విద్యాధికారికి వినతి పత్రం



చౌటుప్పల్ :అమృత్ తెలంగాణ: సంస్థ చేపడుతున్న అనేక సామాజిక కార్యక్రమాలపై చౌటుప్పల్ మండలం విద్యాధికారి గురువారావుకు శనివారం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మండల కోఆర్డినేటర్ వి.నరసింహ రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, డ్రాప్ అవుట్ విద్యార్థులు చేర్చడం వట్టి అంశాలపై జరుగుతున్న అవగాహన కార్యక్రమాలు వివరాలను ఎంఈఓ గురువారావుకు వివరించడం జరిగింది. ప్రజలలో చైతన్యం కల్పించే దిశగా స్కోప్ సంస్థ చేపడుతున్న ఈ ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలతో పాటు మండల కేంద్రాలలో కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ గురువారావు బాల్య వివాహాలు,బాల కార్మిక నిర్మూలన,విద్యార్థుల పునప్రవేశం వట్టి అంశాలలో స్కోప్ సంస్థ చేస్తున్న కృషిని గురువారావు అభినందించారని నరసింహ రాజు తెలిపారు

# యూడిఐడి, సదరం కార్యక్రమాల పురోగతిపై సమీక్ష



భువనగిరి: అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని అన్ని అదనపు కలెక్టర్లు , డిఆర్డిఓ లతో జూమ్ మీటింగ్ యూడిఐడి, సదరం కార్యక్రమాల పురోగతిపై సమీక్ష రాష్ట్ర స్థాయిలో అధికారులు సమీక్ష నిర్వహించినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు. శనివారం ఉదయం 11:00 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థల), డిఆర్డిఓలు, అదనపు డిఆర్డిఓ లు, డిపిఎంతో వీడియో కాన్ఫరెన్స్ లో వికలాంగుల గుర్తింపు కార్డులు, సదరం కార్యక్రమాల అమలు, పెండింగు దరఖాస్తుల పరిష్కారం, నిధుల వినియోగం వంటి అంశాలపై సమీక్ష జరిగిందనారు. ఈ సమావేశంలో యూడిఐడి దరఖాస్తుల పెండింగు పరిష్కారం, కార్డులు అప్లోడ్ కావాల్సినవి, అసెస్మెంట్ కోసం పెండింగ్, పేర్లు, ఆధార్, జన్మతేదీల సవరణలకు పెండింగ్ దరఖాస్తులను అత్యవసరంగా పూర్తి చేయాలని సూచించినారు . యు డి ఐ డి పోర్టల్‌లో ఉన్న డిజిటైజ్డ్ దరఖాస్తులను ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని నిర్ణయించబడిందనారు. ఈ సమీక్షా సమావేశము లో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, డిఆర్డిఓ టి నాగిరెడ్డి, అడిషనల్ డిఆర్డిఓ జంగారెడ్డి, డిపిఎం, సదరం సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల బస్సు డ్రైవర్లు జాగ్రత్తగా నడపాలి : కమిషనర్ వాణి



మిర్యాలగూడ :అమృత్ తెలంగాణ: ప్రయివేటు పాఠశాలల బస్సు డ్రైవర్లు క్రమశిక్షణతో, జాగ్రత్తగా బస్సులను నడపాలని జిల్లా ట్రాన్స్ పోర్టు కమిషనర్ వాణి అన్నారు. శనివారం ట్రస్మా ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రయివేటు పాఠశాలల బస్సుల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించగా ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రయివేటు పాఠశాలల బస్సు డ్రైవర్లు బస్సులను జాగ్రత్తగా నడుపుతూ విద్యార్థులను సురక్షితంగా వారి ఇంటి వద్ద దింపి తిరిగి పాఠశాలకు తీసుకురావాలన్నారు. బస్సు నడిపే సమయంలో మొబైల్ ఫోన్లు వాడకూడదని, ఓవర్ స్పీడ్ తో వెళ్లకూడదని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ వి.చంద్రశేఖర్, మోటార్ వెహికిల్ సిబ్బంది స్వప్న, కె. శ్రీనివాస్, సంఘం రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు వంగాల నిరంజన్రెడ్డి, శ్రీనివాస్లెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాసచారి, పట్టణ అధ్యక్షుడు వరప్రసాద్, సెక్రటరీ ఓరుగంటి శ్యాంసుందర్, శ్రీధర్రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అమరేందర్రెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్, సలీం, దామోదర్, సురేందర్రెడ్డి, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీకే ఫైల్స్ పట్ల అప్రమత్తత తప్పనిసరి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

పలు మోసపూరితమైన ఏపీకె ఫైల్స్ వాట్సాప్ నందు చక్కర్లు.
సైబర్ క్రైమ్ కు గురైన వెంటనే 1930 కి సంప్రదించాలి.
ఆర్థిక నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనది .
ప్రజలకు అప్రమత్తత నే ప్రధాన అస్త్రం.
నకిలీ అప్లికేషన్ల ద్వారా డాటా చోరీ, సైబర్ క్రైమ్ జరిగే ఆస్కారం.
సైబర్ క్రైమ్ నందు వీఐపీల ఫేక్ ప్రొఫైల్స్ తో మోసం, జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రెండ్ చలామణిలో ఉన్న నేరాలు.
ఈవారం 29 ఫిర్యాదుల స్వీకరణ.



అదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆధునిక భారతదేశంలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన వేల దానితోపాటు ప్రజలను మోసగించే సైబర్ నేరాలు ఎన్నో రకాలుగా జరుగుతూ ప్రజల ఆర్థిక నష్టాలకు కారణమవుతున్న సందర్భంగా ప్రజలకు అప్రమత్తతో వ్యవహరించడం తప్పనిసరిగా ఉంటుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ ఐపిఎస్ తెలియజేశారు. శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ సైబర్ మోసాల పట్ల జిల్లా ప్రజలు అవగాహనతో అప్రమత్తలతో వ్యవహరించాలని తెలియజేశారు. గతవారం జిల్లా పోలీసు సైబర్ కార్యాలయానికి 29 ఫిర్యాదులు అందాయని అందులో ముఖ్యంగా కలిసి వ్యాపారం చేద్దామని, మహిళతో స్నేహం చేస్తూ, అత్యవసరంగా డబ్బులు అవసరం ఉన్నాయంటూ మోసం చేయడం, సోషల్ మీడియా నందు ఆఫర్ల పేరుతో తక్కువ రేటుకి దుస్తులు అందజేస్తామని మోసం జరుగుతుందని, వాటిపట్ల అప్రమత్తతో వ్యవహరించాలని వాటిని నమ్మవద్దని సూచించారు. సైబర్ నేరాలు జరిగిన ఎడల వెంటనే 1930 కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదులను నమోదు చేయాలని సూచించారు. ఆర్థికపరమైన నష్టాలు జరిగిన వెంటనే గ్రహించి గంటలోపు ఫిర్యాదు చేసిన యెడల జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ కు సంప్రదించిన వారి అకౌంట్లో డబ్బులను ఆపి ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రతివారం జిల్లా సైబర్ క్రైమ్ బృందం చే గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల పై చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ వారియర్లు ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా యువతను నిరుద్యోగ అవకాశాల పేరుతో సైబర్ క్రైమ్ బాధితులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆశ చూపి వారి ద్వారా డబ్బులను లూటీ చేయడం జరుగుతుందని దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతున్న సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా నందు నకిలీ అప్లికేషన్లు ఏపీకె ఫైల్స్ వాట్సాప్ గ్రూపుల నందు తిరుగుతున్న సందర్భంలో ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లాలో ఆర్టిఏ ఈ చలాన్ పేరుతో, వివిధ పేర్లతో ఏపీకె ఫైల్ తిరుగుతున్న సందర్భంలో జిల్లా ప్రజలందరికీ అవగాహన కలిగి ఉండాలని వివరాలను వెల్లడించారు. ఏపీకే ఫైల్స్ ద్వారా డాటా చోరీ, సైబర్ క్రైమ్ జరిగే అవకాశాలు ఉన్నంత వాటిని ఇన్స్టాల్ చేయకుండా ఉండాలని సూచించారు.

జిల్లాలో నమోదైన పలు కేసుల వివరాలు.

ఆదిలాబాద్ ఒకటో పట్టణానికి చెందిన వ్యక్తి, హైదరాబాద్ చెందిన మహిళతో వ్యాపారం చేస్తుందని నమ్మి, ప్రమాదంలో ఉన్నానని మహిళ తెలపగా 1, 23,000 రూపాయలను పంపగా మహిళ మోసం చేయడం జరిగింది.

ఆదిలాబాద్ ఒకటో పట్టణానికి చెందిన వ్యక్తితో మీకు పార్సల్ వచ్చింది, చిరునామా తప్పుగా ఉంది, మీకు పంపించబడిన లింకు ద్వారా పది రూపాయలు పంపాలని తెలిపి క్రెడిట్ కార్డు ద్వారా 46 వేల రూపాయలను తిరస్కరించడం జరిగింది.

నేరేడుగొండ మండలానికి చెందిన వ్యక్తికి అమెరికాలో ఉద్యోగం ఇప్పిస్తానని ఒక వ్యక్తి నమ్మబలికి హైదరాబాద్ కి వచ్చినప్పుడు కలుస్తానని ముంబై విమానాశ్రయంలో చిక్కుకున్నానని నమ్మబలికి 55000 అడగగా బాధితుడు 20వేలను పంపి తిరిగి సంప్రదించాలని చూడగా మోసపోయాడని గ్రహించి సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.

జైనథ్ మండలానికి చెందిన వ్యక్తి వద్ద ఫేస్బుక్ నందు స్టాక్ మార్కెట్ నందు ఇన్వెస్ట్ చేయాలని తాను చెప్పిన అప్లికేషన్ ద్వారా స్టాక్స్ ను ఖరీదు చేయాలని చూడగా మూడు లక్షల అరవై వేల రూపాయలను అప్లికేషన్లు వేయగా తిరిగి డబ్బులను తీసుకోవడానికి వీలుకాలేదని గ్రహించి సైబర్ క్రైమ్ సంప్రదించడం జరిగింది.

ఆన్లైన్ నందు కస్టమర్ కేర్ అని నమ్మబలికి వైద్యులను సంప్రదించాలని నమ్మబలికి ఇద్దరు బాధితులు క్రెడిట్ కార్డు ద్వారా దాదాపు లక్ష 25 వేల రూపాయలను మోసపోవడం జరిగింది.

జిల్లా లో ప్రముఖుల ముఖ చిత్రాలతో ఫేక్ సోషల్ మీడియా అకౌంట్లను తయారుచేసి మోసం చేసే ప్రయత్నం చేయవచ్చని వాటివల్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర 5వ మహాసభల్లో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కమిటీకి ఎన్నిక

## ఆదిలాబాద్ జిల్లా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పైన పోరాడుతాం







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ గత 2025 అక్టోబర్ 24,25 తేదీలలో మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర 5వ మహాసభలు నిర్వహించడం జరిగింది ఈ మహాసభల్లో ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధులు 9 మంది హాజరయ్యారు ఈ మహాసభల్లో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి బొజ్జ ఆశన్న రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది రాష్ట్ర కమిటీ సభ్యులుగా గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు రొడ్డ ఇంద్రజ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొజ్జ ఆశన్న మాట్లాడుతూ... గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పైన ఆదిలాబాద్ జిల్లాలో అనేకమంది కార్మికులు మల్టీపర్పస్ విధానం వల్ల విద్యుత్ షాక్ వల్ల మంది మరణించారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని జీవో నంబర్ 51 సవరించాలని రాష్ట్ర మహాసభల్లో తీర్మానం చేయడం జరిగింది . ఆ తీర్మానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెనక్కి తీసుకునే అంతవరకు ఆదిలాబాద్ జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులు పోరాటం చేస్తారని డిమాండ్ చేశారు ఈ మధ్యకాలంలో గ్రామపంచాయతీ కార్మికులు అనేక కారణాలు వల్ల మరణించారు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని మరణించిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ని డిమాండ్ చేయడం జరిగింది సుమారుగా ఆదిలాబాద్ జిల్లాలో 70 మంది కార్మికులు ఆన్లైన్ పేరు నమోదు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆన్లైన్ కానీ ఎడల వారికి వచ్చేటువంటి వేతనాలు 6 నుండి 7 నెలల వేతనాలు ఇప్పటివరకు వారి ఖాతాల్లో జమ చేయడం లేదు రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు ఆన్లైన్ సమస్య వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ విధానాన్ని ఆదిలాబాద్ డిపిఓ గార్లకు ఆన్లైన్ అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు మల్టీపర్పస్ విధానాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర మహాసభల్లో ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధులు గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కోశాధికారి సుంచు రవి ఉపాధ్యక్షులు రామక్క, వర్ణ, జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా నాయకులు గంగన్న, లక్ష్మన్న హాజరయ్యారు.

# పాషా నరహరి 36వ వర్ధంతిని జయప్రదం చేయాలి

ఇబ్రహీంపట్నం :అమృత్ తెలంగాణ: ఈ నెల 26న జరుగనున్న అమరులు పాషా, నరహరి 36వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి యాదయ్య పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించే ఈ వర్ధంతి సభకు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నంలోని పాషా నరహరి స్మారక కేంద్రంలో శుక్రవారం ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్ మెట్టు మండలాల కార్యదర్శులు, మున్సిపల్ పరిధిలోని పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు ప్రతిఘటించాలన్నారు.

దున్నే వానికి భూమి కావాలని నిర్వహించిన తెలంగాణ రైతాంగ సైత పోరాటాన్ని కొనసాగిస్తూ నిర్వహించిన అనేక పోరాటాలకు పాషా నరహరి నాయకత్వం వహించి విజయం సాధించారన్నారు. రైతాంగానికి భరోసా కల్పించారన్నారు. ఎడ్ల బండ్లు కొట్టి జీవనం సాగిస్తున్న రైతులపై ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఎదిరించారన్నారు. మరోవైపు ఎంపీపీగా నరహరి నాయకత్వంలో మంచాల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించారన్నారు. ఇదే తరుణంలో రోజురోజుకు గ్రామాల్లో పార్టీ బలోపేతం అవుతుంటే ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ మూకలు అతికిరాతకంగా హత్య చేశారన్నారు. ఈ నెల 26 రోజుకు 36సంవత్సరాలు పూర్తి కావస్తున్న వారి ఆదాయాలను ముందుకు తీసుకుపోవడం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.



పేదలు, శ్రామికుల, కార్మికుల, రైతుల పక్షాన విద్యార్థుల, యువకుల పక్షాన భూస్వాములకు ఆగడాలకు వ్యతిరేకంగా విరోచిత పోరాటాలు నిర్వహించారన్నారు. పేదలకు భూమిలేని పేదలకు భూములు పంచారన్నారు. ఈ పోరాటాలను ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీ, భూస్వాములు, మతోన్మాద ఆర్ఆర్ఎస్ గుండాలు అతి కిరాతకంగా పాషా, నరహరిని చంపి ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాలు లేకుండా చేయాలని కుట్ర పన్నారన్నారు. ఈ తరుణంలో నిర్వహిస్తున్న పాషా , నరహరి 36 వర్ధంతిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. సామెలు, డి. రాంచందర్, ఇ. నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు రావుల జంగయ్య, బుగ్గరాములు, సిహెచ్. ఏలేష, ఆలేటి, ఎల్లయ్య, జి. గణేష్, విజయ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం టెండర్లలో గంగాధర వైన్స్ లే టాప్.!

గంగాధర :అమృత్ తెలంగాణ: ప్రభుత్వం నిర్వహించిన మద్యం దుకాణాల టెండర్లలో కరీంనగర్ జిల్లాలోనే గంగాధర మండలంలోని వైన్స్ లకే అధిక టెండర్లు దాఖలు అయ్యాయి. మండలంలోని మధురానగర్ చౌరస్తాలో 2 వైన్స్ లు ఉండగా, గర్శకుర్తి, బూర్గుపల్లి గ్రామాల్లో ఒక్కో వైన్స్ చొప్పున మండలంలో మొత్తం 4 వైన్స్ లు ఉన్నాయి. కరీంనగర్ జిల్లాలో మొత్తం 94 వైన్స్ లకు ప్రభుత్వం టెండర్లు పిలవగా, మొత్తం 2730 దరఖాస్తులు టెండర్ల రూపంలో దాఖలు అయ్యాయి. వీటిలో గంగాధర మండలంలోని 4 వైన్స్ లకు అధిక టెండర్లు దాఖలై జిల్లాలోనే టాప్ 10 లో నిలిచాయి. మధురానగర్ వైన్స్-1 దుకాణానికి 47 టెండర్లు, వైన్స్-2 కు 45, గర్శకుర్తి, బూర్గుపల్లి ఒక్కో వైన్స్ కు 42 చొప్పున టెండర్లు దాఖలు అయ్యాయి. మండలంలోని గర్శకుర్తి, గంగాధర, గోపాల్ రావుపల్లి, బూర్గుపల్లితోపాటు పలు గ్రామాల యువకులు వైన్స్ లు చేజిక్కించుకోవడానికి చూపిన ఉత్సాహం వల్లే గంగాధర మండలంలోని మద్యం దుకాణాలకు అధిక టెండర్లు దాఖలు అయ్యాయనే విషయం చర్చనీయాంశంగా మారింది. మద్యం దుకాణాలు దక్కించుకోవడానికి, ఎక్కువ టెండర్లు వేసేలా ఒక్కో గ్రూపులో 30 మందికి తక్కువ కాకుండా పార్టునర్స్ గా చేరి టెండర్లు వేశారు. దీంతో మండలంలోని మద్యం దుకాణాలకు



పోటీ పెరిగి టెండర్లు ఎక్కువ దాఖలు అయ్యాయనే చర్చ కొనసాగుతోంది. తమ అదృష్టాన్ని పరిక్షించుకోవడానికి గంగాధర మండలంలోని 4 మద్యం దుకాణాలకు మొత్తం 176 టెండర్లు దాఖలు కాగా, ఇందులో సుమారు 100 టెండర్లను 3 కోట్ల రూపాయలు వెచ్చించి స్థానిక యువకులే వేశారనే చర్చ హాట్ టాపిక్ గా మారింది.

# స్టాకింగ్, బ్లాక్‌మెయిల్ మరియు బెదిరింపు కేసులో ఇద్దరి అరెస్ట్

**ఇద్దరూ నిందితులపై మావల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.**

**మహిళల చిత్రాలు బహిర్గతం చేస్తానని బెదిరింపులు చేసిన ఇద్దరు నిందితులు : మావల సీఐ కర్ర స్వామి**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మవాలా పోలీసు స్టేషన్, అదిలాబాద్ జిల్లా పరిధిలో మహిళా విద్యార్థిని పై జరిగిన తీవ్రమైన స్టాకింగ్, బ్లాక్‌మెయిల్ మరియు క్రిమినల్ బెదిరింపు కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని మావల సీఐ కర్ర స్వామి తెలిపారు.

కేసు వివరాలు

నమోదు చేసిన కేసు క్రైం నం: 566/2025, మవాలా,

సెక్షన్ 78 (స్టాకింగ్), 351(2) (క్రిమినల్ బెదిరింపు), రీడ్ విత్ 3(5) (సామూహిక ఉద్దేశ్యం)

అరెస్టైన నిందితులు

1) షేక్ సల్మాన్ (A1), వయసు: 28, ఆటో డ్రైవర్.

2) ఇమ్రాన్ ఖాన్ (A2), వయసు: 24, చికెన్ వ్యాపారి.

అరెస్ట్ తేదీ

25.10.2025, 11:30 గంటలకు

కేసు వివరాలు

ఒక మహిళ అక్టోబర్ 23, 2025న మవాలా పోలీసులకు ఫిర్యాదు చేసారు. విచారణలో నిందితులు A1, A2 ఒకే బ్యాచ్‌లో చదివే వ్యక్తి ద్వారా పరిచయం చేసుకుని స్నేహం పేరుతో దగ్గరయ్యారు.

మోసం చేసి ఫోటోలు:

గాంధీ పార్క్‌లో బర్త్‌డే పేరుతో బాధితురాలితో దగ్గరగా ఫోటోలు తీసుకున్నారు.

ప్రేమను నిరాకరించగానే బ్లాక్‌మెయిల్:

బాధితురాలు సల్మాన్ ప్రేమ ప్రస్తావనను తిరస్కరించగానే ఆమెతో తీసుకున్న ఫోటోలను దుర్వినియోగం చేస్తానని చేయగా. ఆమె స్నేహితురాలి అభ్యంతరకరమైన ఫోటోలు ఉన్నాయని కూడా అబద్ధంగా చెప్పాడు.

నిరంతర వేధింపులు: ఫోన్ కాల్స్, మానసిక వేధింపులు కొనసాగించారు.

చివరి బెదిరింపు: అక్టోబర్ 20న







టీచర్స్ కాలనీ, మవాలాలోని ఎం.ఎస్. బేకరీ వద్ద కలవాలని, లేకపోతే ఫోటోలను బహిరంగం చేస్తానని బెదిరించాడు.

మవాలా పోలీసులు వెంటనే కేసును నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేశారు.

అరెస్ట్ మరియు స్వాధీనం

ప్రమాణాధారాల ఆధారంగా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మవాలా పీఎస్ సిబ్బందితో కలిసి అక్టోబర్ 25న పాలిటెక్నిక్ కాలేజీ, బాలాజీనగర్ సమీపంలో నిందితులను అరెస్ట్ చేశారు. విచారణలో నిందితులు తమ నేరాన్ని ఒప్పుకున్నారు. వివిధ మహిళలకు స్నేహం పేరుతో దగ్గరై ఫోటోలు తీసుకుని వాటిని బెదిరింపులకు, వేధింపులకు ఉ పయోగించేవారని అంగీకరించారు.

స్వాధీనం-పన్చనామా సందర్భంగా:

నిందితుల వద్ద నుండి నేరానికి ఉపయోగించిన రెండు స్మార్ట్‌ఫోన్లు (ఒక OPPO%, Realme) స్వాధీనం

ఫోన్లలో బాధితురాలి ఆరోపణలను బలపరిచే డిజిటల్ సాక్ష్యాలు లభ్యం

నిందితులను గౌరవనీయ స్పెషల్ జూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (PCR) కోర్టుకు హాజరుపరచగా జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.

ప్రజలకు విజ్ఞప్తి

ఈ ఇద్దరు నిందితుల చేత స్టాకింగ్, బ్లాక్‌మెయిల్ లేదా వేధింపులకు గురైన ఇతర మహిళలు, విద్యార్థులు వెంటనే మవాలా పోలీసు స్టేషన్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి.

బాధితుల వ్యక్తిగత గోప్యత పూర్తిగా రక్షించబడుతుంది.

సమాజంలో ముఖ్యంగా మహిళలు, విద్యార్థుల భద్రతకు మవాలా పోలీసులు కట్టుబడి ఉన్నారు. ఇలాంటి నేరాలలో పాల్గొన్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటాము.


# బొద్దింకలతో నిండిన గదిలో జాన్వీ బంధిఖానా



బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో క్షణం తీరిక లేకుండా ఉంది జాన్వీ కపూర్. ఈ యంగ్ బ్యూటీ నటించిన మిలీ ఎట్టకేలకు నవంబర్ 4న పెద్ద తెరపైకి వచ్చింది. పాజిటివ్ సమీక్షలతో మిలీ బాక్సాఫీస్ వద్ద బాగానే రాణించిందని ట్రేడ్ వెల్లడించింది. మత్తుకుట్టి జేవియర్ దర్శకత్వం వహించిన ఈ సర్వైవల్-థ్రిల్లర్ లో సన్నీ కౌశల్ - మనోజ్ పహ్వా కూడా ప్రధాన పాత్రలు పోషించారు. ఇది మలయాళ భాషా చిత్రం హెలెన్ కి రీమేక్. ఈ సినిమాని జాన్వీ తండ్రి బోనీకపూర్ స్వయంగా నిర్మించడం ఆసక్తికరం. పాపా బోనీ నిర్మాతగా మొదటి సహకారం జాన్వీకి చాలా ప్రత్యేకమైనది. తన స్పెషల్ సర్వైవల్ డ్రామాను ప్రచారం చేస్తూ తాజాగా జాన్వీ చెప్పిన ఓ సంగతి యువతరంలో హాట్ టాపిగ్గా మారింది. తాను బొద్దింకలతో నిండిన గదిలో ఎందుకు బంధించబడాలనుకుంటోందో జాన్వీ ఈ ఇంటర్వ్యూలో వివరించింది. ఒకవేళ బొద్దింకలతో నిండిన గదిలో బంధించబడితే లేదా మిలీ సినిమాలో లాగా ఫ్రీజర్ లో బంధించబడితే..? ఈ రెండిటిలో ఏది బెస్ట్.. మీరైతే ఏం చేస్తారు? మీ ఫీలింగ్ ఏంటీ? అంటూ హోస్ట్ జాన్వీ కపూర్ ని సరదాగా ప్రశ్నించారు. దానికి జాన్వీ ఆసక్తికర సమాధానం ఇచ్చింది. నేను ఫ్రీజర్ లోకి తిరిగి వెళ్లలేను. నేను బొద్దింకలతో నిండిన గదిలో బంధించబడితేనే బెటర్ అని చెప్పింది. ఫ్రీజర్లో ఉండటం చాలా కష్టంగా ఉందని కూడా జాన్వీ తెలిపింది. జాన్వీ కపూర్ మిలీ కథాంశం ఆసక్తికరం. ఒక ప్రముఖ ఫాస్ట్ ఫుడ్ ఫ్రాంచైజీలో వెయిటర్ గా పనిచేసి 48 గంటలకు పైగా ఫ్రీజర్ లో బంధించబడిన ఒక అమ్మాయి కథేమిటన్నది తెరపై చూపించారు. ఈ థ్రిల్లర్ కాన్సెప్ట్ లో జాన్వీ ఎమోషనల్ పెర్ఫామెన్స్ తో కట్టి పడేసిందని క్రిటిక్స్ ప్రశంసించారు.

# ఆ రెండు విమర్శలకు ఊర్వశి గట్టి సమాధానం

కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రెండు రోజుల పాటు సందడి చేసిన ఊర్వశి రౌతేలాను ఈ రెండు విషయాల పట్ల సోషల్ మీడియాలో తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు. దాంతో ఊర్వశి స్పందించింది. బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలా మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ ఏడాది ఆరంభం నుంచి దబిడి దిబిడి పాటతో తెగ వార్తల్లో నిలుస్తున్న ఈ అమ్మడు తాజాగా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సందడి చేసింది. అక్కడి రెడ్ కార్పెట్‌పై హొయలు పోతూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. అంతే కాకుండా పలు ఇంటర్వ్యూలు ఇవ్వడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్‌లో ఎంతో మంది స్టార్స్ ఉండగా కేన్స్ రెడ్ కార్పెట్‌పై నడిచే అవకాశం తనకు దక్కడం పట్ల ఊర్వశి రౌతేలా చాలా సంతోషంగా ఉంది. సోషల్ మీడియాలో ఈమె కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ఫోటోలు, వీడియోలు తెగ సందడి చేస్తున్నాయి. ఇదే సమయంలో ఈమె గురించి ట్రోల్స్ కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయి. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రెడ్ కార్పెట్‌పై ఊర్వశి రౌతేలా నడిచిన సందర్భంలో ధరించిన డ్రెస్ గతంలో ఐశ్వర్య రాయ్ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న సమయంలో ధరించిన డ్రెస్‌ను పోలి ఉంది అంటూ పలువురు సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ విషయంపై స్వయంగా ఊర్వశి స్పందించాల్సి వచ్చింది. అంతే కాకుండా ఊర్వశి రౌతేలా పొడవాటి డ్రెస్‌ను ధరించి వేదిక వద్ద ఫోటోలకు ఫోజ్‌లు ఇచ్చేందుకు చాలా సమయం తీసుకుంది. దాంతో మెట్ల వద్ద చాలా మంది అసౌకర్యంకు గురి అయ్యారు. ఆమె మెట్లకు అడ్డుగా ఉండటంతో పాటు, ఆమె డ్రెస్ పెద్దగా ఉండటం వల్ల ఇతర సెలబ్రిటీలు ఇబ్బంది పడ్డారు అంటూ నెటిజన్స్ అసహనం వ్యక్తం చేశారు. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రెండు రోజుల పాటు సందడి చేసిన ఊర్వశి రౌతేలాను ఈ రెండు విషయాల పట్ల సోషల్ మీడియాలో తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు. దాంతో ఊర్వశి స్పందించింది. తాను ఎవరినో ఫాలో కాలేదు, నాకంటూ ప్రత్యేక శైలి ఉంది, నా స్టైల్‌లో నేను కేన్స్‌లో కనిపించాను. కొందరు కావాలని నా డ్రెస్‌ను, నా స్టైల్‌ను కాపీ అంటూ ప్రచారం చేయడం చూస్తూ ఉంటే ఆశ్చర్యంగా ఉందని ఊర్వశి రౌతేలా అసహనం వ్యక్తం చేసింది. నన్ను నకిలీ అంటూ ప్రచారం చేస్తున్న వారి గురించి తెలుసు. కానీ నేను ఎప్పుడూ నకిలీ కాదు, నేను ఒరిజినల్ అంటూ ఊర్వశి చెప్పుకొచ్చింది. ఊర్వశి రౌతేలా నకిలీ అంటూ కొందరు చేస్తున్న ట్రోల్స్‌కి గట్టి సమాధానంను ఇచ్చింది. ఇదే సమయంలో మెట్లకు అడ్డుగా ఉన్నావు అంటూ చేస్తున్న



విమర్శలపై కూడా ఊర్వశి రౌతేలా స్పందించింది. నా ఫోటో షూట్ కారణంగా మెట్ల దారిని బ్లాక్ చేశానంటూ కొందరు విమర్శలు చేస్తున్నారు. కానీ ముందుగానే నేను అక్కడ ఫోటోలను దిగేందుకు అనుమతి తీసుకున్నాను. కేన్స్ వేడుకలో పాల్గొన్న సమయంలో నేను అక్కడి ప్రతి రూల్ పాటించాను, అక్కడి వారి నిర్దేశం ప్రకారం నడుచుకున్నాను. అక్కడి వారిని గౌరవిస్తూ, అక్కడ నిబంధనలను గౌరవిస్తూ నేను రెడ్ కార్పెట్ పై వాక్ చేశాను అంటూ చెప్పుకొచ్చింది. కొందరు కావాలని తనపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని ఊర్వశి రౌతేలా అసహనం వ్యక్తం చేసింది. ఇలాంటి ట్రోల్స్ పట్టించుకోను, మీరు నన్ను ట్రోల్ చేసినంత మాత్రాన నేను మిమ్ములను ట్రోల్ చేయడానికి డబ్బు వృద్ధా చేసుకోను అంటూ ఊర్వశి రౌతేలా గట్టి కౌంటర్ ఇచ్చింది.

# మళయాళ భామ 'కుమారి'గా వస్తుంది..!

మళయాళంలో తన నటతో మెప్పిస్తూ వస్తున్న ఐశ్వర్య లక్ష్మి ఈమధ్య తమిళ సినిమాల్లో కూడా సందడి చేస్తుంది. తెలుగులో గాడ్సే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది ఐశ్వర్య లక్ష్మి. రీసెంట్ గా పొన్నియిన్ సెల్వన్ 1 సినిమాతో కూడా అమ్మడు ఆకట్టుకుంది. సినిమాలో తన పోర్షన్ వరకు అదరగొట్టేసింది ఐశ్వర్య. సినిమాలే కాదు ఓటీటీ వెబ్ సీరీస్ లతో కూడా ఆడియన్స్ ని అలరిస్తుంది అమ్మడు. ఇటీవలే అమ్ము అంటూ ఓ తెలుగు వెబ్ సీరీస్ తో వచ్చిన ఐశ్వర్య లక్ష్మి ఆ సినిమాతో ప్రశంసలు అందుకుంది. ఆ మూవీ తర్వాత కొద్దిపాటి గ్యాప్ తోనే మరో మూవీతో వస్తుంది ఐశ్వర్య. ఈసారి కుమారి అంటూ ఒక మైథలాజికల్ ఫాంటసీ మూవీతో వస్తుంది. ఈ మూవీని నిర్మల్ సహదేవ్ డైరెక్ట్ చేశారు. నెట్ ఫ్లిక్స్ లో ఈ సినిమా నవంబర్ 18 శుక్రవారం రిలీజ్ అవుతుంది. అమ్ము సినిమాతో ఒక ఇంప్యాక్ట్ క్రియేట్ చేసిన ఐశ్వర్య లక్ష్మి కుమారితో కూడా అలరిస్తుందని అంటున్నారు. ఇప్పటికే నెట్ ఫ్లిక్స్ లో వస్తున్న కుమారి మూవీ టీజర్ ట్రైలర్ ఈ సీరీస్ పై ఆసక్తి కలిగించాయి. థియేటర్ లోనే వస్తేనే కాదు తమకు నచ్చిన కంటెంట్ ఎక్కడ రిలీజైనా సరే చూసేస్తున్నారు ప్రేక్షకులు. ముఖ్యంగా సినిమా టికెట్ల రేట్లు పెరగడం..




# మరోసారి బోల్డ్ గా ఒంపుల్ని ప్రదర్శించిన ఇషా



టాప్ మోడల్ కం నటి ఇషా గుప్తా పరిచయం అవసరం లేదు. గ్లామర్ షో విషయంలో హద్దులు చెరిపేసి చెలరేగడం ఈ సీనియర్ బ్యూటీ ప్రత్యేకత. ఇన్ స్టా వేదికగా ఇషాగుప్తా ఎప్పటికప్పుడు చెలరేగి అందాలు ఆరబోస్తుంది. తాజాగా ఇషా షేర్ చేసిన బోల్డ్ ఫోటోషూట్ అంతర్జాలంలో దుమారం రేపుతోంది. ఇషాజీ మరోసారి తనదైన శైలిలో చెలరేగారు. ఈషా గుప్తా జెన్నీ ప్యాక్ మన్ ప్లాటినం గ్రే సీక్విన్డ్ గౌలో వజ్రంలా మెరుస్తోంది. ఫ్లోర్-లాంగ్ గౌనులో త్రీక్వార్టర్ లెంగ్త్ డ్రాప్డ్ స్లీవ్ లో గ్లామర్ ని ఆవిష్కరించిన తీరు కుర్రకారుకు మైండ్ బ్లాక్ చేస్తోంది. మోడల్ కం నటి పర్యావరణవేత్త అయిన ఈషా గుప్తా నటిగా ఇప్పటికే బాలీవుడ్ లో తనదైన ముద్ర వేసింది. తిరుగులేని ఎనర్జీతో స్టైల్ ఐకాన్ గా వెలుగులు విరజిమ్ముతోంది. తన స్టైల్ పై రెగ్యులర్ అప్ డేట్ లతో ఈషా ఇప్పటికే 13 మిలియన్లకు పైగా ఇన్ స్టాగ్రామ్ ఫాలోవర్ల ఫాలోవర్ లను సంపాదించింది. ఈషా గుప్తా నిరంతర ఫ్యాషన్ సెన్స్ పై నేటితరంలో డిబేట్లు సాగుతుంటాయంటే అర్థం చేసుకోవాలి. తాను ఎంచుకున్నది ఎత్నిక్ వేర్ అయినా... ఆరు గజాల పవిట కొంగుతో చీరలో అయినా.. అందమైన గౌనులో అయినా తన డ్రెస్సింగ్ సెన్స్ నుంచి కళ్లు తిప్పుకోవడం అంత ఈజీ కాదు. ఈషా గుప్తా జెన్నీ ప్యాక్ మన్ ప్లాటినం గ్రే సీక్విన్డ్ గౌలో ఒంపులు రంగరించిన తీరుపై చర్చా సాగుతోంది. ఇషాజీ ఫ్యాషన్ ప్రపంచపు మహారాణి. రక రకాల ఫ్యాషన్ దుస్తులకు స్టైలింగ్ చేస్తూ మోడల్ గా అదరగొడుతుంటుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com